15	J.F.C.M. COURT, AMALAPURAM	CRIME NO: 437 / 2018 CC 312 / 2019	CHARGE SHEET FILED SUMMONS PENDING	UNDER SECTIONS: 353 R/W 34 I.P.C.	1] ASSAULT OR CRIMINAL FORCE TO DETER PUBLIC SERVANT FROM DISCHARGE OF HIS DUTY. 2] OUT OF COMMON INTENTION	N.A	N.A
16	4TH ADDL J.F.C.M. COURT , KAKINADA	CRIME NO: 43 / 2018	MENTIONED AS AD AND CLOSED ON DT. 14-03-2018	UNDER SECTIONS: 151 CR.P.C.	KNOWINGLY JOINING OR CONTINUING IN ANY ASSEMBLY OF 5 OR MORE PERSONS AFTER IT HAS BEEN COMMENDED TO DISPERSE.	N.A	N.A
17	SPL MOBILE J.F.C.M. COURT , KAKINADA	CRIME NO: 253 / 2017 MC. 32 / 2017	BOUNDOVER AND CLOSED ON DT. 26-07-2017	UNDER SECTIONS: 151 CR.P.C.	KNOWINGLY JOINING OR CONTINUING IN ANY ASSEMBLY OF 5 OR MORE PERSONS AFTER IT HAS BEEN COMMENDED TO DISPERSE.	N.A	N.A
18	4TH ADDL J.F.C.M. COURT KAKINADA	CRIME NO: 17 / 2017 MC. 48 / 2017	CLOSED AS MISTAKE OF FACT ON Dt. 30-06-2018	UNDER SECTIONS: 151 CR.P.C.	KNOWINGLY JOINING OR CONTINUING IN ANY ASSEMBLY OF 5 OR MORE PERSONS AFTER IT HAS BEEN COMMENDED TO DISPERSE.	N.A	N.A
19	3RD ADDL J.F.C.M. COURT, KAKINADA	CRIME NO: 207 / 2016 MC. 51 / 2016	BOUND OVER Dt. 30-12-2016	UNDER SECTIONS: 151 CR.P.C.	KNOWINGLY JOINING OR CONTINUING IN ANY ASSEMBLY OF 5 OR MORE PERSONS AFTER IT HAS BEEN COMMENDED TO DISPERSE.	N.A	N.A
20	S.J.S.C.M. COURT BHIMAVARAM	CRIME NO: 163 / 2021	IN THIS ALL ACCUSED WERE CONVICTED U/S 252 CR.P.C. FOR FINE AMOUNT OF Rs. 500/-	UNDER SECTIONS 188, 269, 270, 271 R/W 34 I.P.C. 3 OF ED ACT 1897, AND 51 B OF DMA ACT 2005.	1] DISOBEDIENCE TO ORDER DULY PROMULGATED BY PUBLIC SERVANT. 2] NEGLIGENT ACT IS LIKELY TO SPREAD INFECTION OF DISEASE DANGEROUS TO LIFE. 3] MALIGNANT ACT LIKELY TO SPREAD INFECTION OF DISEASE DANGEROUS TO LIFE. 4] DISOBEDIENCE TO QUARANTINE RULE 5] PENALTY.—.ANY PERSON DISOBEYING ANY REGULATION OR ORDER MADE UNDER THIS ACT SHALL BE DEEMED TO HAVE COMMITTED AN OFFENCE 6] FAILURE OF AN OFFICER TO PERFORM THE DUTY UNDER THE ACT, WITHOUT A LAWFUL EXCUSE, ON CONVICTION CAN BE PUNISHABLE WITH A ONE-YEAR JAIL TERM OR FINE, OR WITH BOTH.	S.J.S.C.M. COURT BHIMAVARAM	IN THIS ALL ACCUSED WERE CONVICTED U/S 252 CR.P.C. FOR FINE AMOUNT OF Rs. 500/-

* In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

రాజప్ప సమక్షంలో చేరిన పలువురు

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలో గురువారం టిడిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి, సిట్టింగ్ ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పలువురు టిడిపిలో చేరారు. వారికి చినరాజప్ప కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో సొసైటీ మాజీ ఛైర్మన్ మొయిళ్ళ రాయన్న, జట్ల రాజు, ఆంజనేయులు, మత్తాల రాఘవ, దాసరి లక్ష్మణరావు, దడాల ఇస్సాకు, మత్తాల రాజు, యాళ్ళ రాజేష్, మోర్త ప్రసాద్, ఎల్లా చిన్ని, సోమల నూతన ప్రసాద్, మక్కా ప్రేమ్ కుమార్ తదితరులు ఉన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొత్తం వెంకట శ్రీనివాసరావు, నూనె రామారావు, కందుల విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

బిసివై ఎంపీ అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని రౌతులపూడి, శృంగవరం గ్రామాల్లో బిసివై పార్టీ కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ అనుష యాదవ్ గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బిసివై పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందజేశారు. 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో చెరుకు రైతు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మరిడమ్మ ఆలయం వద్ద దేవస్థానం ఆధ్వర్యంలో గురువారం మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయం అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామమోహనరావు మాట్లాడుతూ ప్రస్తుత ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది కెవిడి.దుర్గాప్రసాద్, బి లోవరాజు, జి.క్రాంతివీర్, వరహాలు పాల్గొన్నారు.

కూటమి నేతల ప్రచారం

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని గంగవరం, గుమ్మరేగుల గ్రామాల్లో టిడిపి, జనసేన నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జనసేన కాకినాడ పార్లమెంటు అభ్యర్థి తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్‌చ, టిడిపి ప్రతిపాడు నియోజకవర్గ అభ్యర్థి వరుపుల సత్యప్రభకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. టిడిపి, జనసేన మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కరణం సుబ్రహ్మణ్యం, పసుగడుగుల రమణ, సతీష్, సలీం పాల్గొన్నారు.

దొరబాబు సతీమణి ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణంలోని 28వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో వైసిపి పెద్దాపురం నియోజకవర్గ అభ్యర్థి దవులూరి దొరబాబు సతీమణి చంద్రకళ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి పాలనలో అమలు జరిగిన ప్రజా సంక్షేమాన్ని చూసి వైసిపిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ ఛైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, వైసిపి పట్టణ అధ్యక్షులు కాపుగంటి కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని పలు గ్రామాలకు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఇఇ ఎవిఎస్‌డిఎస్.ప్రభాకర్ తెలిపారు. 132 కెవి లైను మెయింటెనెన్స్ లో భాగంగా ట్రీ కటింగ్ చేపడుతున్నందున ఆర్‌బి పట్నం, ఆర్‌బి కొత్తూరు, చినబ్రహ్మదేవం గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు దీనిని గమనించాలన్నారు.

పింఛన్ సొమ్ముల కోసం తప్పని తిప్పలు

ఎన్నికల కమిషన్ ఆదేశాలతో నిరాటంకంగా సాగుతున్న ఇంటింటా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి బ్రేకులు పడ్డాయి. పింఛన్ల పంపిణీ అంశాన్ని వైసిపి తనకు అనుకూలంగా మలుచుకుంది. దానిని నుంచి బయటపడేందుకు టిడిపి ఆపసోపాలు పడుతోంది. రాజకీయ స్వలాభం కోసం వైసిపి, టిడిపి ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే పింఛన్ సొమ్ముల కోసం వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులు తిప్పలు తప్పడం లేదు.

పిఠాపురం యూనియన్ బ్యాంకులో పెన్షన్ సొమ్ముల కోసం వేచిఉన్న మహిళలు

ప్రజాశక్తి - యంత్రాంగం

పిఠాపురం పట్టణంలోని పింఛన్‌దారులు బ్యాంకులకు క్యూ కట్టారు. పెన్షన్ సొమ్ముల కోసం బ్యాంకులు, సచివలయాల చుట్టూ లబ్ధిదారులు తిరగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. పెన్షన్ సొమ్ములు బ్యాంకులో జమ చేశారని సచివాలయం సిబ్బంది తెలపడంతో పెన్షన్‌దారులు బ్యాంకులకు క్యూ కట్టారు. తీరా పెన్షన్ సొమ్ములు తీసుకునేందుకు బ్యాంకులకు వెళ్లడంతో అక్కడ మరో కొత్త సమస్యలు తలెత్తుతున్నాయంటూ పింఛన్‌దారులు వాపోతున్నారు. బ్యాంకులపై అవగాహన లేకపోవడంతో తమ ఎకౌంటు మనుగడలో ఉందో లేదో తెలియక లబ్ధిదారులు తికమకపడుతున్నారు. ప్రస్తుతం లబ్ధిదారుల పరిస్థితి దిక్కు తోచని స్థితిలో తలలు పట్టుకుంటున్నారు. అయితే బ్యాంకుల వద్ద 2వ సచివాలయంలో 363 పింఛన్లకు 79 డోర్ టు డోర్ ఇవ్వాల్సివుండగా వాటిలో 72 పింఛన్లు అందజేశామని, 3వ సచివాలయంలో మొత్తం పింఛన్లు 4668 106 డోర్ టు డోర్ అని వాటిలో 103 పింఛన్లు అందజేశామని సిబ్బంది తెలిపారు. సాంకేతిక సమస్యలతో ఆయా సచివాలయ పరిధిలో ఎన్ని పింఛన్లు సొమ్ము అకౌంట్లో జామ అయ్యాయో తెలియకపోవడంతో లబ్ధిదారులకు ఏమని సమాధానం చెప్పాలో తెలియని అయోమయ స్థితిలో సచివాలయ సిబ్బంది ఉన్నారు. **తాళ్లరేవు** ఇంటికి తీసుకెళ్లి పింఛను ఇచ్చే పరిస్థితి నుంచి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాల్లోకి ప్రభుత్వం పింఛను నగదు జమ చేయడంతో పలువురు పింఛనుదారులు బ్యాంకుల చుట్టు తిరుగుతున్నారు. బ్యాంక్ ఖాతాలో ఉన్నవారికి ప్రభుత్వం నగదు ఆయా ఖాతాల్లో జమ చేయగా లేనివారికి ఇంటికి వెళ్లి పింఛన్ అందజేశారు. అయితే ఖాతా ఉండి ఉపయోగించని వారికి పింఛన్ సొమ్ములు అందడం లేదు. పింఛన్‌దారులు బ్యాంకుకు వచ్చిన, మీ ఖాతా వాడుకలో లేదని మళ్లీ బ్యాంక్ ఖాతాని ఆక్టివేట్ చేయాలని సంబంధిత పత్రాలు తీసుకుని ఇంటికి పంపుతున్నారు. ఆ పత్రాలపై మేనేజర్ సంతకం చేసి రీ ఆక్టివేట్ అయిన తర్వాత, నగదు జమ అయితే రెండు లేక మూడు రోజుల్లో పింఛన్ అందిస్తామని బ్యాంక్ అధికారులు చెబుతున్నారు. దీంతో లబ్ధిదారులు నానావస్థలు పడుతున్నారు. గత నెల సచివాలయం వద్ద నగదు రూపంలో అందజేశారని, అలా చేసిన బాగుం డేదని పలువురు తెలిపారు. గురువారం ఉదయం 9 గంటలకు గాడిమొగ నుంచి సీతారాంపురం కియోస్క్ ఎస్‌బిఐ గ్రామీణ బ్యాంకుకు వచ్చిన వృద్ధుడు మధ్యాహ్నం మూడున్నర గంటలకు పింఛను అందు కున్నాడు. మధ్యాహ్నం భోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. అయితే ఏదో రాజకీయ పార్టీ వాళ్లు మాత్రం రెండు కూల్ డ్రింక్ అందించారని తెలిపాడు. నేరుగా నగదును గ్రామంలోని సచివాలయం వద్ద ఇచ్చి ఉంటేనే బాగుండేదని అభిప్రాయం వెలిబుచ్చాడు. **రౌతులపూడి** ప్రతినెలా ఇచ్చే సామాజిక పింఛన్ లబ్ధిదారులకు బ్యాంక్ ఖాతాల్లో వేయడంతో పింఛన్‌దారులకు తిప్పలు తప్పడం లేదు. రౌతులపూడిలోని బ్యాంకులకు గ్రామీణ ప్రాంతాల నుంచి వృద్ధులు క్యూ కట్టారు. వందలాదిగా లబ్ధిదారులు బ్యాంకు వద్దకు రావడంతో తీవ్ర రద్దీ నెలకొంది. గత రెండు నెలల నుంచి ప్రభుత్వం ఇలా ఇబ్బందులకు గురిచేయడాన్ని పలువురు మండిపడుతున్నారు.

శిక్షణా తరగతుల పరిశీలన

ప్రజాశక్తి - జగ్గంపేట

ఇవిఎంల వినియోగంపై స్థానిక మోడల్ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న శిక్షణా తరగతులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె.నివాస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లో 16,34,122 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యా యన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇవ్వ డంతోపాటు వారు ఓటు హక్కును నియోజక వర్గాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవచ్చునని అన్నారు. అలాగే ఇతర జిల్లాలకు చెందిన సిబ్బంది జిల్లా కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆర్‌ఓ ఎం.శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దార్ నాగేశ్వరరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నివాస్

దళితులను మోసం చేసిన వైసిపి

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

రాష్ట్రంలో దళితులంద రినీ వైసిపి ప్రభుత్వం మోసం చేసిం దని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగేంద్రబాబు అన్నారు. గురువారం వాకతిప్ప మాదిగ పేటలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అంబేద్కర్ విదేశీ విద్య ను జగన్ విదేశీ విద్యగా మార్చారని అన్నారు. దళిత మహిళలు దళిత పేటకి తాగునీరు మురికిగా వస్తుందని డ్రైనేజీ, విద్యుత్తు, మౌలిక సదుపాయాలు కల్పించడంలో విచక్షణ చూపిస్తున్నారని అన్నారు. అలాగే వాక తప్ప దళితపేటకు రెండు సెంట్లు స్మశాన వాటిక ఉందని మహిళలు ఎదుట వాపోయారు. ఎన్‌డిఎ కూటమి రాగానే స్థానిక సమస్యలన్నీ నెరవేరుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మోత్ర రవి, వైసర్ మామిడి మల్లిబాబు, సాన నాగు, బుజ్జి, తెలుగుశెట్టి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నాగేంద్రబాబుకు సమస్యలు వివరిస్తున్న రాము

పి.మల్లవరంలో పొన్నాడ, పితాని ప్రచారం

ప్రజాశక్తి - తాళ్లరేవు

వైసిపి ముమ్మిడివరం నియోజకవర్గ అభ్యర్థి పొన్నాడ వెంకట సతీష్ కుమార్, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ పి.మల్లవరం పంచాయతీలో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మల్లవరం, పెద్ద పేట, చిన్నపేట, పత్తిగొంది గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ఈ పర్యటనలో జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్‌సాగర్, దున్న జనార్ధనరావు, శ్రీకాంత్, వైస్ ఎంపిపి ధూళిపూడి నాగేంద్రప్రసాద్, ఉపసర్పంచ్ పంపన రామకృష్ణ, మండల యువజన విభాగం అధ్యక్షులు మట్టపర్తి లోవరాజు పాల్గొన్నారు.

మహిళలకు కరపత్రాలను అందిస్తున్న పొన్నాడ

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజప్ప

భాస్కర రామారావు సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - సామర్లకోట

మాజీ ఎంఎల్ఎ, కీర్తిశేషులు బొడ్డు భాస్కర రామారావు సేవలు మరువలేనివని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. గురువారం ఉదయం మరం సెంటర్లో బొడ్డు భాస్కర రామారావు 3వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన రాజప్ప తోపాటు, భాస్కర రామారావు తనయుడు, టిడిపి నేత బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాజప్ప మాట్లా డుతూ ఎంఎల్ఎగా, ఎంఎల్‌సిగా భాస్కర రామారావు నియోజక వర్గ ప్రజలకు, పార్టీకి ఎనలేని సేవలందించారని అన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచేవారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, బదుగు శ్రీకాంత్, బలుసు వాసు, అందుగుల జార్జి చక్రవర్తి, కాపావరపు కుమార్, నిమ్మకాయల కిరణ్ పాల్గొన్నారు.

కాదేదీ ప్రచారానికి అనర్హం...!

ప్రజాశక్తి - సామర్లకోట

మారిన మార్కెటింగ్ పరిస్థితుల్లో హ్యాండ్ మైక్ అందుబాటులోకి రావడంతో కూరగాయలు, పచ్చళ్ళు, ఆకు కూరలు, పండ్లు, బట్టలు, మామిడి తాండ్ర, కొబ్బరి బొం డాలు, ఐస్ క్రీములు, పలు రకాల వస్తువులు విక్రయించటకు ఉపయోగిస్తున్న ద్విచక్ర వాహనాలు ఈ ఎన్నికల్లో రూటు మారి ఓటర్లను ఓట్లు అభ్యర్థించే ప్రచార వాహనాలుగా మార్పు చెందాయి. ప్రచారానికి కాదేది అనర్హం అంటూ ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో కొత్తగా ప్రచార వాహనాలు హల్ చల్ చేస్తున్నాయి. ఇంతవరకు ఆటోలు, వ్యాన్లు, ఎక్సిడ్ బస్సులను మాత్రమే ఎన్నికల ప్రచారాలకు ఉపయోగిస్తూ వచ్చిన నేతలు ఈసారి ఎన్నికల్లో బైక్ లను సయితం ప్రచార వాహనాలుగా ఉపయోగిస్తుండటంతో అవి ఈ తరహా ప్రచారం ప్రజలను ఆకట్టుకుంటోంది. నామినేషన్ల సమయంలోనో, ప్రదర్శనలకో మోటారు సైకిళ్లను ఉపయోగిస్తూ రాగా ప్రస్తుతం ఎదుటి భాగం మినహా అన్నివైపులా అభ్యర్థుల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి చిన మైక్ సెట్ బిగించి అతి సులువుగా ప్రచార వాహనాల్లా బైక్‌లను మార్చివేశారు. ఇలా ప్రచారనికి ఒక్కో బైక్‌కు రోజుకు సరిపడా పెట్రోల్ పోయించి రూ. 800 నుంచి రూ. వెయ్యి వరకూ చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తరహా ప్రచార వాహనాలు పెద్దాపురం నియోజక వర్గ పరిధిలో అధికంగా కనిపిస్తు న్నాయి. ఆటోలు, వ్యాన్లు సయితం వెళ్లలేని సందుల్లో కూడా ఈ వాహనాలు వెళ్లి అభ్యర్థుల ఎన్నికల ప్రచారాలు చేపట్టేందుకు అనువుగా ఉన్నందున ఈ సారి సార్వత్రిక ఎన్నికల్లో బైక్ ప్రచార వాహనాలు ప్రత్యేకతను సంతరించు కున్నాయి.

ప్రచార రథాలుగా ద్విచక్రవాహనాలు

ఎన్నికల నియమావళి పై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-అమలాపురం

ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పాలనలో ప్రజలకు సమగ్ర ప్రాతినిధ్యం కల్పిం చేందుకు ప్రజాస్వామ్యంలో నిష్పక్షపాత, నిర్బంధ రహిత ఎన్నికల నిర్వహణ వ్యవస్థ అత్యంత కీలక మని భావించి 1950 జనవరి 25న భారత ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. దీనికోసం రాజ్యాం గ బద్ధ ఎన్నికల సంఘం ఉందని, ఇది శాసనసభల నుంచి పార్లమెం టు వరకు అన్ని రకాల ఎన్నికలను జరుపుతోందన్నారు. తద్వారా ప్రజాస్వామ్య విలువలను పరి రక్షించడంతో పాటుగా, పాలనలో అందరికీ సమాన అవకాశాలను కల్పిస్తోందన్నారు. ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందిస్తోందన్నారు. ఈ ప్రక్రియ లో అనుసరిస్తున్న విధానాలు, సర్వ స్వతంత్రంగా ఉంటూ శక్తిమంతంగా వ్యవహరించే కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి వివరంగా ప్రతి ఒక్కరూ తెలుసు కోవాలన్నా రు. భారతదేశం ప్రాతినిధ్య ప్రజాస్వా మ్య విధానాన్ని అనుసరిస్తోందన్నారు. పాలనా నిర్ణయాలు తీసుకోవ డంలో ప్రజా సంక్షేమ విధానాలను రూపొందించడంలో ప్రజల తరపున ప్రజాప్రతినిధులు పాల్గొనే వ్యవస్థనే ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం అంటారన్నారు. ఏటా జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని గుర్తించి, వారి పేర్లు ఓటరు జాబితాలో చేర్చి, జనవరి 25 న ఓటరు గుర్తింపు కార్డులు అందజేస్తున్నారన్నారు. ఓటర్లు తమకు నచ్చిన ప్రతినిధులను ఎన్నుకుని ప్రభుత్వా న్ని ఏర్పాటు చేసుకోవడానికి ఎన్నిక ల సంఘం కృషి చేస్తుందన్నారు. ఓటర్ల జాబితాలు రూపొం దించడం

కలెక్టర్ హిమాన్షు శుక్లా

సాధారణ ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాలో అవసరమైన సవరణలు చేయడం కూడా ఎన్నికల సంఘం విధి అన్నారు. నిర్ణీత కాలవ్యవధిని అనుసరించి ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం ఎన్నికల సంఘం పని అన్నారు ఎన్నికల సమయంలో సిబ్బందిపై కేంద్ర ఎన్నికల సంఘానికే సర్వాధికారం ఉంటుందన్నారు.. కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి లేకుండా వారిని బదిలీ చేయడం లేదా పదోన్నతులు కల్పించడం చేయకూడదన్నారు. అర్హులైన ఓటర్లందరికీ ఓటరు గుర్తింపు కార్డులు జారీ చేయడం, ఎన్నికల్లో అభ్యర్థులు చేసే ఖర్చుపై పరిమి తులు విధించడం మొదలైన వాటిపై దృష్టి సారించారన్నారు.

పలు గ్రామాల్లో తోట ప్రచారం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

వెదురుమూడి, అంగర, పడమరకండ్రిక, కపిలేశ్వరపురం తాతపూడి గ్రామాల్లో గురువారం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థిగా తోట త్రిమూర్తులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి తోట ప్రజలు ను ఉద్దేశించి ప్రసంగించారు. రేషన్ బియ్యం, సామాజిక పింఛన్లు ఇంటి వద్దే అందజేసిన సిఎం జగన్ మోహన్ రెడ్డి రుణం తీర్చుకోవలసిన సమయం ఆసన్నమైందన్నారు. సేవ తో ప్రజల మన్ననలు పొంది, ఓట్లు పొందాలని ఆశించే వ్యక్తిని తాను అని ఎంఎల్‌సి తోట పేర్కొన్నారు. తోట వెంట జెడ్‌పిటిసి సభ్యుడు అబ్బు, ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు, గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

చైర్‌పర్సన్ దుర్గారాణి ప్రచారం

మండపేట అసెంబ్లీ నియోజకవర్గం వైసిపి అభ్యర్థి తోట త్రిమూర్తులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండపేట పురపాలక సంఘ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండపేట మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో గురువారం ఆమె ఇంటింటా ప్రచారం నిర్వహించారు. జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి తో కలిసి ఆమె వార్డులో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు శెట్టి కళ్యాణి, నీలం దుర్గ,అమల దాసు లక్ష్మి, ఇన్ ఛార్జ్ కంది శ్రీదేవి, వైసిపి నాయకులు పెంకె గంగాధరం, సూరంపూడి సత్య వరప్రసాద్, సాధనాల శివ భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా గొల్లపల్లి ప్రచారం

మామిడికుదురు కొమరాడలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు గురువారం గడపగడపకూ వెళ్లి జగన్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూంచారు. వచ్చే ఎన్నికలో రాజోలులో వైసిపి, అలాగే అమలాపురం పార్లమెంట్ అభ్యర్థి రాపాక వరప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రచారంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూరిశెట్టి బాబి, బొలిశెట్టి భగవాన్, చింతా భాస్కర్‌రావు, ఎండీ వై.షరీఫ్, జి.బాలనాగరాజు, వలవల సత్యమూర్తి, వలవల పెదబాబు, ఎంపిటిసి సభ్యుడు తోట మన్మధకుమార్, చెట్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరులో రావాడ ప్రచారం..

ఆలమూరు మండల కేంద్రంలో వైసిపి గ్రామ అధ్యక్షుడు రావాడ సత్యనారాయణ(సత్తిబాబు) ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలసి జగ్గిరెడ్డి గెలుపు కోసం గురువారం ఎన్నికల ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రావాడ మాట్లాడుతూ ఇప్పటికే గ్రామంలో కొన్ని వార్డులు ప్రచారం పూర్తి చేశామన్నారు. మరికొన్ని వార్డుల్లో గురువారం ప్రచారం పూర్తి చేశామన్నారు.

వైసిపి శ్రేణులతో ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సమావేశంలో మాట్లాడుతున్న విశ్వరూప్

చల్లవల్లి పంచాయతీ జగ్గరాజు పేటలో అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఆధ్వర్యంలో గురువారం రమణారావు ఇంటి వద్ద నియోజకవర్గ స్థాయి క్రైస్తవ సంఘాలు, వైసిపి కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల వైసిపి అభ్యర్థులు విశ్వరూప్, రాపాక వరప్రసాద్‌లు హాజరయ్యారు. రమణారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో అభ్యర్థులు విశ్వరూప్, రాపాకలు ప్రసంగిం చారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కూటమికి బుద్ధి చెప్పాల ని కోరారు. అనంతరం రమణారావు చేస్తున్న సేవలు ప్రశం సనీయమన్నారు. విశ్వరూప్, రాపాక, ఎంఎల్‌సిలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్‌లను రమణారావు, సునీత దంపతులు సత్కరించారు. సమా వేశంలో ఎంపిపిలు కుడుపూడి భాగ్యలక్ష్మి, ఇళ్ల శేషారావు, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నంరాజు, ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు, సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ఎంఎల్ఎ వేగుళ్ల ప్రచారం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలంలోని కోరుమిల్లి, చిన కోరుమిల్లి, వాకతిప్ప,నాగులచెరువు, గ్రామాలలో గురువారం కూటమి బలపరిచిన మండపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు కు ఎన్నికల ప్రచారంలో అపూర్వ స్వాగతం లభించింది. ఎన్నికల ప్రచార రథం పై వేగుళ్ల వీధి వీధికి తిరుగుతూ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎన్నికల మేనిఫెస్టోను వివరించారు. గత టిడిపి ప్రభుత్వ హయంలో కాపు కార్పొరేషన్ ద్వారా రూ.లక్ష రాయితీపై రుణం మంజూరు చేశారని, ఇప్పుడు టిడిపి అధికారంలోకి వస్తే రెట్టింపు రాయితీపై రుణం మంజూరు చేస్తారని వేగుళ్ల అన్నారు. టిడిపి, జనసేన, బిజెపి శ్రేణులతో గ్రామ స్థాయిల్లో కమిటీ లు వేసి వాళ్ళ ద్వారా అర్హులైన వారు అందరకి లబ్ధి చేకూరుస్తామన్నారు. జనసేన పార్టీ మండల అధ్యక్షుడు తుట్టుపు నాగరాజు, టిడిపి గ్రామ నాయుకులు ఉంగరాల శ్రీను, గ్రామ సర్పంచ్ ఆచంట సత్య నారాయణ, వీర మహిళ అల్లపల్లి లోవకుమారి, వెలుగుబంటి వీర భద్రరావు, మోటుపల్లి బాపిరాజు,అల్లూరి రామ కష్ణచౌదరి, వాగతిప్ప ఎంపిటిసి సభ్యులు కుంచె ప్రసన్నకుమార్, కాకులపాటి సుబ్రహ్మణ్యం, టిడిపి, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

మారేడుబాకలో వేగుళ్ల కుమార్తె ప్రచారం

మండపేట తన తండ్రి మండపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావును, కూటమి బలపరిచిన ఎంపి అభ్యర్థి గంటి హరీష్ మాథూర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వేగుళ్ల కుమార్తె మణిమంజరి అన్నారు. మారేడుబాక గ్రామంలో తన తండ్రి వేగుళ్ల గెలుపు కోరుతూ మహిళలతో కలసిగురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ సైకిల్ గుర్తుపై ఓట్లు వేయమని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జనసేన, బిజెపి, టిడిపి నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

మండపేటలో కూటమి నాయకులు...

మండపేట పట్టణంలో 4, 5 వార్డులలో యువగళం ఎన్నికల ప్రచారంలో ని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, రామన్న చౌదరి, జనసేన, బిజెపి, టిడిపి పార్టీల నాయకులతో, కార్యకర్తల తో కలసి గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాలకు టిడిపితోనే సమన్యాయం జరుగుతుందన్నారు. ఓటు వజ్రాయుధంతో సమానం అని అటువంటి ఓటును ఆలోచించి వేయాలని కోరారు. ప్రజా వ్యతిరేక పాలనకు ఓటు ద్వారా చమర గీతం పాడాలని పేర్కొన్నారు. మే 13 జరిగే ఎన్నికలలో ఓటు సైకిల్ గుర్తుకు వేసి ఎంఎల్ఎగా వేగుళ్ళ జోగేశ్వరరావు ను, ఎంపీగా గంటి హరీష్ మాధూర్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన,బిజెపి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

టిడిపి గెలుపుకోసం నాయీ బ్రాహ్మణుల ప్రచారం

ఆలమూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మండల నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో టిడిపి గెలుపు కోసం గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో కొన్ని గ్రామాల్లో ప్రచారం పూర్తి చేశామన్నారు. గురువారం మడికి శివారు చిలకలపాడు, చొప్పెల్ల, పెనికేరు నవాబుపేట కలవచర్ల గ్రామాల్లో ప్రచారం పూర్తి చేసామన్నారు.

అతి త్వరలో ప్రజాపాలన

ముమ్మిడివరం ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు

ప్రజాశక్తి-కాట్రేనికోన

కాట్రేనికోన గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిడిపి అభ్యర్థి దాట్ల

అతి త్వరలోనే ప్రజాపాలన రాబోతుందని కూటమి బలపరిచిన ముమ్మిడివరం నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. అయిదేళ్ల విధ్వంసకర జగన్ పాలన నుంచి విముక్తి పలికేందుకు ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని సుబ్బరాజు ఓటర్లను కోరారు. మండల పరిధిలోని కాట్రేనికోన పంచాయతీ ఉన్న గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని గురువారం దాట్ల సుబ్బరాజు నిర్వహించారు. తొలుత చిలకా చెరువు వద్ద నుంచి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ అభ్యర్థి సుబ్బరాజు మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే విధ్వంసం మొదలయ్యిందని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు వైసిపి పాలనలో తీవ్ర విఘాతం కలిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ అరాచక పాలన పోయేందుకు ఈ ఎన్నికల ద్వారా ప్రతీ ఒక్కరూ చైతన్యవంతులై ఓటుహక్కును వినియోగించుకుని సైకిల్ గుర్తుకు ఓటు వేయలన్నారు. అంధకారంలోకి వెళ్లిపోతున్న రాష్ట్ర భవిష్యత్తును తిరిగి మరలా గాడిలో పెట్టేందుకు ఉమ్మడి కూటమి ప్రభుత్వ పాలన అత్యవసరమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే ముమ్మిడివరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగిడి నాగేశ్వరరావు, నడింపల్లి సుబ్బరాజు, పిఎస్ఎన్.రాజు, చేకూరి రాజా, దాట్ల పవన్, ఎస్‌విఎస్.రవి, టిడిపి, జనసేన, నాయకులు, జన సైనికులు, వీరమహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి-కొత్తపేట

వానపల్లి గ్రామం శివారు తొత్తుపాడు, బొక్కావారిపాలెం నుంచి బొక్కా రాంబాబు, బొక్కా విశ్వేశ్వరరావు టిడిపిలో గురువారం చేరారు. వీరికి కొత్తపేట నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వానపల్లి నాయకులు పాల్గొన్నారు. కొత్తపేట గ్రామ శివారు ఏనుగుమహల్ నుండి వైసిపికి చెందిన ప్రముఖ న్యాయవాది బండారు రామకృష్ణ తన 30 మంది అనుచరులతో కలిసి గురవారం టిడిపిలో చేరారు. వీరికి కూటమి బలపరిచిన కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

కూటమి అభ్యర్థుల విజయానికి కృషి

అమలాపురం కూటమి బలపరిచిన అమలాపురం నియోజకవర్గం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు, అలాగే పార్లమెంట్ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ గెలుపునకు అహర్నిశలు కృషి చేస్తామని మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు లూటుకుర్తి చిన్న మాదిగ పేర్కొన్నారు. అమలాపురం నియోజవర్గ పరిధిలో, జిల్లా వ్యాప్తంగా కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం కొనసాగుతుందని తెలియజేశారు కార్యక్రమంలో చుట్టుగుళ్ళ సత్యనారాయణ, శెట్టి నాగరాజు, దిగుమర్తి దావీదు, కన్నె పాములు ఏడుకొండలు, కన్నె పాముల ప్రసాద్ , చేట్ల కపానందం, కన్నె పాముల వెంకటేశ్వరరావు, దిగుమర్తి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

29 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి- మామిడికుదురు

అప్పనపల్లి 1,2 సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న 29 మంది వాలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. రాజీనామాపత్రాలను పంచాయతీ కార్యదర్శి కి అందజేశారు. వైసిపి అధినేత అధినేత జగన్‌ను రెండవ సారి సిఎం చేయాలనే సంకల్పం లో ఉన్నామని వాలంటీర్లు పేర్కొన్నారు.

సీ విజిల్ ఫిర్యాదులపై చర్యలు

ప్రజాశక్తి-అమలాపురం

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై సీ విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు ఈ విధంగా ఉన్నాయని సిపిఒ, సీ విజిల్ యాప్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపా రు. సీ విజిల్ యాప్ ద్వారా పౌరుల నుంచి ఎన్నికల ప్రవ ర్తన నియమావళి ఉల్లంఘనల పై అందిన ఫిర్యాదులు రోజువారి నివేదిక ప్రకారం మే 1వ తేదీన 8 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై ఫిర్యాదులు అందగా వీటిలో 4 ఫిర్యాదులు ఎన్నికల నియమావళి ఉల్లం ఘనలకు సంబంధించినది కాదని ధృవీకరించా మన్నారు. మిగిలిన 4 ఫిర్యాదులను వంద నిమి షాల్లోపు పరిష్కరిం చామన్నారు. సి విజిల్ యాప్ ద్వారా మార్చి నెల 16వ తేదీ నుంచి మే 1 వరకు ఎన్నికల ప్రవర్తన నియ మావళి ఉల్లం ఘనలకు సంబంధించి 592 ఫిర్యాదులు రాగా వాటిలో 118 ఫిర్యాదులు ఎన్నికల ప్రవర్తన నియమా వళికి సంబంధించినవి కావని ధ్రువీకరిం చామన్నారు. మిగిలిన ఫిర్యాదులు 474 ఉండగా వాటిలో 100 నిమి షాల్లోపు 436 ఫిర్యాదులను పరిష్కరించామని, మిగి లిన 38 ఫిర్యా దులను వంద నిమిషాలుపైబడినతర్వాత పరిష్కరిం చామన్నారు.

This may be published in newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of pole.

FORMAT –C1

(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases:

(As per the Judgment dated 25th September 2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate : **DATLA SUBBA RAJU**
S/O. VENKATA SATYA NARAYAN RAJU,
D.NO. 2-139/1, MURAMALLA VILLAGE,
I POLAVARAM MANDAL .

Name of political party : **TELUGU DESAM PARTY**

(Independent Candidate should write "Independent" here)

Name of Election : **General Elections of AP Legislative Assembly of 2024**

*Name Constituency : **No:43, MUMMIDIVARAM ASSEMBLY CONSTITUENCY.**

I **DATLA SUBBA RAJU** (NAME of CANDIDATE), A CANDIDATE for the Above mentioned election,declare for public information the Following Details about my criminal Antecedents.

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	JFCM COURT MUMMIDIVARAM	Cr. No.65/2011 I.Polavaram PS	PENDING	U/S 342, 143, 353, R/W 341PC CAUSING INCONVENIENCE TO PUBLIC BY CONDUCTING RASTA ROKO ON HIGHWAY AND CAUSED INCONVENI ENCE TO Public Servant WHILE DISLHARGING THAIR LAWFUL Duties.
2	JFCM COURT MUMMIDIVARAM	Cr. No.11/2023 I.Polavaram PS	PENDING	Sec.3 and 4 of Ap GAMING ACT FOUND IN COMMON GAMING HOUSE

(B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENES

Sl. No	NAME OF COURT & DATE(S) OF ORDERS)	DESCRIPTION OF OFFENCE(S) & PUNISHMENT IMPOSED	MAXIMUM INPOSED	PUNISHMENT
NIL	NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL	NIL
NIL	NIL	NIL	NIL	NIL

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

Format C-2

(For Political party to publish in website, newspapers, TV)

Declaration about criminal antecedents of Candidates set up by the party

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name of Political Party : **TELUGUDESAM PARTY**

Name of Election : **GENARAL ELECTION 2024, No.43 Mummidivaram Assembly Constituency**

Name of State/ UT : **ANDHRAPRADESH**

1	2	3	4		5		
Sl. No	NAME OF Constituency	NAME OF Candidate	(A) Pending criminal cases		B) Details about cases Of conviction for criminal offences		
			Name of Court, Case No. & Satatus of the case (s)	Sections of the Acts concerned & brief Description of Offence (s)	Name of the Court & date (s) of order (s)	description of offence (s) & Punishment Imposed.	Maximum punishment imposed
1)	MUMMIDIVARAM	Datla Subbaraju	Judicial First Class Magistrate Court Mummidivaram Cr.No. 65/2011 Pending	U/S 143, 342, 353, R/W 34, IPC, with a common intension causing hindrance to public servent while discharging his lawful duties	NIL	NIL	NIL
2)	MUMMIDIVARAM	Datla Subbaraju	Judicial First Class Magistrate Court Mummidivaram Cr. No. 11/2023 pending	U/S 3 & 4 of AP Gaming Act (Found in Common Gaming House)	NIL	NIL	NIL

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

భవన నిర్మాణ కార్మికులతో జనసేన సమావేశం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

భవన నిర్మాణ కార్మికులతో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు సమావేశం అయ్యారు. గురువారం స్థానికంగా ప్రయివేటు ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో సిఐటియు నాయకుడు, భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షులు సాంబశివకుమార్ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో భవన నిర్మాణ కార్మికుల దాసుకున్న రూ.3 వేల కోట్లను సైతం దోచుకున్నారని అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని తుంగలో తొక్కిందన్నారు. నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కోటి రూపాయలు పవన్ కళ్యాణ్ విరాళం ఇచ్చిన

కార్మిక సమస్యలను వివరిస్తున్న సిఐటియు నాయకుడు

సందర్భాన్ని గుర్తు చేశారు. ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల శ్రీనివాస్, సానా నాకు, గుండ్ర జగ్గారావు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు

శిక్షణా శిబిరం ప్రారంభంలో క్రీడాకారులు

కబడ్డీ వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఎస్‌బి ఎస్‌ఆర్ క్లబ్ ఆధ్వర్యంలో నెల రోజులు పాటు నిర్వహించే ఈ శిక్షణా శిభిరాన్ని జిల్లా కబడ్డీ సెక్రటరీ కొండపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కిరణ్, ప్రో కబడ్డీ రిఫరీ బోగిళ్ల మురళీలు ప్రారంభించారు. సామర్లకోట మండల పరిధిలో ఉన్న కబడ్డీ క్రీడాకారులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చి దిద్దేందుకు ఈ శిక్షణలు ఇస్తున్నట్టు వారు చెప్పారు. ఈ శిక్షణా ప్రారంభంలో ఇంకా సీనియర్ కబడ్డీ కోచ్ తాళ్లరి వైకుంఠం, ఇంటర్నేషనల్ కబడ్డీ ప్లేయర్ శ్వేత, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఇళ్ల వద్ద 3,033 మందికి పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని 23 గ్రామాల పరిధిలో వృద్ధులు, వికలాంగులు, నడవలేని 3,326 మందికి ఇంటి వద్దే పింఛన్ సొమ్మును అందించినట్లు ఎంపిడిఒ జి.ఉషారాణి తెలిపారు. మండలంలో మొత్తం 11,934 మంది పింఛన్‌దారులు ఉన్నారని తెలిపారు. వీరిలో 3326 మందికి ఇంటి వద్ద పింఛన్ సొమ్మును అందించగా, 8,401 మందికి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారని తెలిపారు. ఇంకా మిగిలిన 293 మందికి ఈనెల 3వ తేదీ లోగా పింఛన్లు పంపిణీ చేస్తామన్నారు.

మత్స్యవేట నిషేధం భృతిని పెంపుదల చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం మత్స్యవేట నిషేధం కింద మత్స్యకారులకు ఇచ్చే భృతిని రూ.20 వేలకు పెంపుదల చేయాలని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలతో సంబంధం లేకుండా వేట నిషేధభృతిని అందించాలన్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న 1000 మందికి మాత్రం లభించలేదన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించుకుందాం

ప్రజాశక్తి - కాకినాడ

మహిళలను అభ్యర్థిస్తున్న వనమాడి, చిక్కాల

కూటమి అభ్యర్థులను గెలిపించుకుందామని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, టిడిపి కాకినాడ అర్బన్ నియోజకవర్గ అభ్యర్థి వనమాడి కొండబాబు అన్నారు. గురువారం నగరంలోని 18వ డివిజన్‌లో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, పరిశీలకులు దేశంశెట్టి లక్ష్మీనారాయణలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ మోసపూరిత మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంగా ఆంధ్ర రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి అక్రమ సంపాదనే ధ్యేయంగా పాలన కొనసాగించి, ఆంధ్ర రాష్ట్రాన్ని గంజాయి రాష్ట్రంగా మార్చి యువత భవిష్యత్తును నాశనం చేశారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కాకినాడ అర్బన్, కాకినాడ పార్లమెంటు కూటమి బలపర్చిన అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తనతోపాటు, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బొడ్డు శివాజీ, గాది శివరామకష్ణ, నల్లూరి తులసి శ్రీనివాస్, గుమ్మల చిన్న, తుమ్మిడి అనిల్, జగతాని రాము, గంటపల్లి వెంకట గణేష్, మల్లాడి ప్రసాద్, పెన్నంరెడ్డి బుజ్జి, యిమ్మడిశెట్టి గోపి, గెరడా దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

నాగేంద్రబాబు, హైపర్ ఆది రోడ్ షో

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని దుర్గడా గ్రామంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు, జబర్దస్త్ ఫ్రేమ్ హైపర్ అది రోడ్డు షో, కాలినడకన తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హైపర్ అది తనదైన శైలిలో పంచ్‌లు వేస్తూ తన ప్రచారాన్ని సాగించారు. రాష్ట్రంలో కల్తీ మద్యం అమ్ముతున్న కల్తీ ప్రభుత్వాన్ని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. 'వైసిపి వాళ్ల మాట్లాడుతూ మీ కుటుంబానికి మంచి చేస్తేనే మాకు ఓటేయండి అని ఓటు అడుగుతున్నారు. ముఖ్యమంత్రి జగన్ తన కుటుంబానికి మంచి చేయకుండా వారి చెల్లెలు ఇద్దరు రోడ్డుమీద తిరుగుతుంటే ఇంకా మన కుటుంబానికి ఏం మంచి చేస్తాడో' ఓటర్లు ఒక్కసారి ఆలోచించాలన్నారు. అంతేకాక జనసేన తరపున కామెడీ యాక్టర్లు కామెడీ చేస్తున్నారని ప్రచారం చేస్తున్నారని నిజమైన కామెడీ చేసింది వైసిపి వాళ్ళే అన్నారు. రాష్ట్రంలో పూర్తిగా మద్యపానిషేధం చేస్తామన్నారు, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు, ప్రత్యేక హోదా తీసుకొస్తారని, మూడు రాజధానులు కామెడీ చేసింది ఎవరు అంటూ ఆది ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వైసిపి అభ్యర్థిని గీతకి ఎన్నికల ప్రచారంలో వడ్డ దెబ్బ తగిలిందని వైసిపి ఐదేళ్ళ పాలనలో అలాంటి వడదెబ్బలు మనకు ఎన్నో తగిలాయన్నారు. తాను పిఠాపురం నియోజకవర్గంలో ఎందుకు పుట్టలేదని బాధపడుతున్నానని పవన్ కళ్యాణ్ లాంటి మంచి వ్యక్తికి ఓటు వేసే అదృష్టం నియోజవర్గ ప్రజలకు అవకాశం వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరు పవన్ కళ్యాణ్‌కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రంలో సమర్థవంతమైన ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రతి ఒక్కరూ ఉమ్మడి అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వేసవి నేపథ్యంలో పోలీసుల హెచ్చరిక

ప్రజాశక్తి–చాగల్లు

వేసవి కాలం నేపథ్యంలో ప్రజలు గ్రామం విడిచి వెళ్ళినప్పుడు ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ పి.నాగరాజు సూచించారు. ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలని, విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్ర పరుచుకోవాలని సూచించారు. వేసవి కాలంలో ఇంటి ఆరుబైట విలువైన వస్తువలు ధరించి పడుకోరాదని, ఊరు వెళ్లే సమయంలో పోలీసులకు తగు సమాచారం ఇవ్వాల న్నారు. గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తుల గురించి పోలీసులకు లేదా, డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. రాత్రి సమయంలో పడుకునే ముందు, ఇంటిముందు లైట్ వేసుకోవాలని, దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

FORMAT C-1
(for candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September court in WP (Civil) No 536 of 2011 (Public Interest & ors Vs Union of India)

Name and Address of candidate: I **VEERA VENKATA RUDRARAJU GIDUGU** * son/daughter/wife of **LATE SURYARAO, age 55 years, resident of D No 3-3-70/3, Krishna Rao Street, K Agraharam, Amalapuram – 533 201, Dr B R Ambedkar Konaseema Dist.,**

Name of Election: General Election for the House of Lok-Sabha (Parliament)

Name of Constituency: 8 – Rajamahendravaram Parliament Segment

I **VEERA VENKATA RUDRARAJU GIDUGU** * son/daughter/wife of **LATE SURYARAO, age 55 years, resident of D No 3-3-70/3, Krishna Rao Street, K Agraharam, Amalapuram – 533 201, Dr B R Ambedkar Konaseema Dist.,**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl No	Pending Criminal cases			Details about cases conviction for criminal offences	
	Name of Court	Case No and Status of Case	Section(s) of Acts Concerned and brief description of offence(s)	Name of court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	II Additional Junior Civil judge cum Judicial First Class Magistrate, Mangalagiri	Cr NO 95 of 2024 on 22-02-2024 Pending investigation	151 crpc	NIL	Nil

FORMAT C-1
(for candidate to publish in Newspapers, TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September court in WP (Civil) No 536 of 2011 (Public Interest & ors Vs Union of India)

Name and Address of candidate: I Balepalli Muralidhar Son of Late Venkateswara Rao Aged 61 years, resident of Old D No 1-319/3, New D No 102-2-632, Bommuru, Rajamahendravaram Rural

Name of Election: General Assembly Elections 2024

Name of Constituency: **51 - Rajahmundry Rural**

I Balepalli Muralidhar Son of Late Venkateswara Rao Aged 61 years, resident of Old D No 1-319/3, New D No 102-2-632, Bommuru, Rajamahendravaram Rural, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl No	Pending Criminal cases			Details about cases conviction for criminal offences	
	Name of Court	Case No and Status of Case	Section(s) of Acts Concerned and brief description of offence(s)	Name of court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	VI ADDITIONAL JUDICIAL FIRST CLASS MAGISTRATE WHICH WAS TRANSFERRED TO SC ST COURT CUM X ADDITIONAL DISTRICT JUDGE AS PER ORDERS IN TRANSFER CRLMP NO 11 OF 2023	CC NO 1614 of 2020 in Cr NO 416 of 2019	324 read with 34 IPC	NIL	Nil

FORMAT –C1
(For Candidate to publish in newspapers, TV)

Declaration about criminal cases:

(As per the Judgment dated 25-09-2018 of the Hon'ble Supreme Court in W.P.(Civil) No.536 / 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India and Anr)

Name and address of candidate: **VANAMADI VENKATESWARA RAO@KONDABABU**
Dr.No.46-13-4, Church Square, Jagannaickpur,
Kakinada-533 002,
Kakinada District, Andhra Pradesh

Name of political party :**TELUGU DESAM PARTY**
(Independent Candidate should write "Independent" here)

Name of Election :**Legislative Assembly, Andhra Pradesh**

*Name Constituency :**41- KAKINADA CITY**

I, **VANAMADI VENKATESWARA RAO @ KONDABABU** (name of Candidate) a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents;

(A) Pending Criminal Cases:

Sl.No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of acts concerned and brief description of offence(s)
1	Not Applicable	FIR No.41/2023 of Biccavolu PS	Under investigation	U/Sec. 143, 353 IPC
2	2nd Addl. JFCM Kakinada	C.C.No.1609/2023 (FIR No.73/2023) Dt. 24-04-2024	For appearance	U/Sec.188, 143, 341R/W 149 IPC
3	2nd Addl. JFCM Kakinada	C.C.No.46/2023 (FIR No.96/2023) Dt.20-11-2023	For appearance	U/Sec. 341, 186, R/W 149 IPC
4	Not Applicable	FIR No.228/ 2023 of I Town (L&O) PS Kakinada	Under Investigation	U/Sec.151 Cr.P.C.
5	Not Applicable	FIR No.129/ 2022 of Port PS Kakinada	Under Investigation	U/Sec.143, 447, 427, 188, 506 R/W 149 IPC
6	Not Applicable	FIR No.100/2022 of I Town (L&O) PS Kakinada	Under Investigation	U/Sec.143, 290, 353 R/W 149 IPC, Sec. 155 (3) of Cr.P.C.
7	Not Applicable	FIR No.111/ 2022 of Pithapuram Rural PS	Under Investigation	U/Sec. 151 Cr.P.C.
8	4th Addl. JFCM Kakinada	C.C.No.1608/2023 (FIR No.225/ 2022)	For appearance	U/Sec. 188, 143, 341, R/W 149 IPC
9	Not Applicable	FIR No.215/ 2021 of Port PS Kakinada Dt.06-10-2021	Under Investigation	U/Sec. 447 R/W 34 IPC.
10	Not Applicable	FIR No.234/ 2021 of I Town (L&O) PS Kakinada Dt.20-10-2021	Under Investigation	U/Sec. 151 Cr.P.C.
11	Not Applicable	FIR No.17/ 2020 of I Town (L&O) PS Kakinada Dt.20-01-2020	Under Investigation	U/Sec. 151 Cr.P.C.
12	2nd Addl JFCM Rajamahendravaram	C.C.No.447/2022 (FIR No.350/ 2020) Dt.15-07-2024	For appearance of the accused	U/Sec.188, 270 IPC R/W 34 IPC
13	Not Applicable	FIR No.69/2014 of II Town (L&O) PS Kakinada	Under Investigation	U/Sec. 188, 126 of R.P. Act

(B) Details about cases of conviction for criminal offences

Sl.No.	Name of Court & Date(s) of order(s)	Description of Offence(s) & punishment imposed	Maximum punishment imposed
1	Nil	Nil	Nil
2	Nil	Nil	Nil
3	Nil	Nil	Nil

* In the case of election to Council of State or Election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency

Place :Kakinada
Dated : -04-2024

(VANAMADI VENKATESWARA RAO @ KONDABABU)
41 – KAKINADA CITY
ASSEMBLY CONSTITUENCY,
ANDHRA PRADESH

మోడల్ పోలింగ్ స్టేషన్ పరిశీలన

ప్రజాశక్తి-కడియం

పొట్టిలంకలోనపి మోడల్ పోలింగ్ స్టేషన్‌ను ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె.బాలసుబ్రహ్మణ్యం, రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం ఎన్నికల అధికారి ఎన్.తేజ్‌భరత్‌తో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని 2వ సచివాలయం చేరుకుని సిబ్బందితో మాట్లాడి, పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని మోడల్ పోలింగ్ స్టేషన్‌ను సందర్శించారు. అక్కడి ఏర్పాట్లను స్వయంగా పరిశీలిం చారు. ఎన్నికలు ఫ్రీ అండ్ ఫెయిర్‌గా జరిగేలా సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేయాలని సిబ్బందికి పలు సూచనలు చేశారు. ముందుగా సచివాలయంకు వచ్చిన ఎన్నికల పరిశీలకుడు సుబ్రహ్మణ్యంకు ఎంపిడిఒ రాజ్ మనోజ్ స్వాగతం పలికారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **BHANU CHANDAR KURUVELLA**

Name of political party : **INDEPENDENT**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **HOUSE OF PEOPLE**

*Name of Constituency : 0-8, RAJAHMUNDRY, PARLIAMENTARY CONSTITUENCY

I, BHANU CHANDAR KURUVELLA (name of candidate), S/o. Naga Bhushanam, Age 39 years, R/o. House No. 104-9-57, D6, Siva Kesava Apartments , Near Shelton Hotel, Santhipuram-2, Rajamahendravaram, E.G.District., A.P., a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1	Not Known	**Crime No. 227/2023 Of III Town L & O P.S. Rajamahendravaram**	**Under Investigation**	**Under Section 341, R/w. 149 I.P.C. & Caused obstructions to the public created Traffic jam for two hours**
2	In the Court of the 1st Addl. Judicial Magistrate of 1st Class, Rajamahendravaram	Crime No. 206/2023 Of Gokavaram P.S.	Under Investigation	**Under Section 353, R/w. 34 I.P.C. & Erected statue of Dr. B.R. Ambedkar without taking permission**

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	Nil	Nil	Nil

FORMAT C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **Sri BONTA SYAM RAVI PRAKASH**

Name of political party : **LIBERATION CONGRESS PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : Legislative Assembly of Andhra Pradesh (State)

*Name of Constituency " : **54- KOVVUR (SC)**

I **Bonta Syam Ravi Prakash**, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) PENDING CRIMINAL CASES

Sl. No	Name of Court	Case No. and dated	Status of Case (s)	Section(s) of Acts concerned and brief description of offence (s)
1	Not Applicable (Under Investigation)	Crime No. 265/2022 Kovvur Town P.S. Dt. 13-08-2022	Charge Sheet not filed and Sec. 41(a) notice not served and under Investigation	U/Sections 448, 323, 506, R/w 34 IPC Tresspass Voluntarily causes Hurt Criminal Intimidation

(B) Details abiout cases of conviction for criminal offences.

Sl. No	Name of Court & date (s) of order(s)	Description of offence (s) & punishment imposed	Maximum punishment Imposed
1	Not Applicable	Not Applicable	**Not Applicable**
2	Not Applicable	Not Applicable	**Not Applicable**
3	Not Applicable	Not Applicable	**Not Applicable**

Kovvur
02-05-2024

BONTA SYAM RAVI PRAKASH
LIBERATION CONGRESS PARTY, MLA CONTESTING CANDIDATE
54-KOVVUR (SC), ANDHRA PRADESH STATE LEGISLATIVE ASSEMBLY - 2024

పెన్షన్‌ల కోసం లబ్ధిదారుల అవస్థలు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్, గోపాలపురం

సామాజిక పెన్షన్లు తీసుకునే వృద్ధులు అవి తమ ఖాతాల్లో పడ్డాయో లేదో అని ఆందోళనలతో బ్యాంకులకు పోటెత్తుతున్నారు. ఒకవైపు భానుడి భగభగలు మరోవైపు పెద్దపెద్ద క్యూలు ఉండడంతో అసలే వద్ధులు కావడంతో ఎక్కువసేపు క్యూ లైన్‌లో నిలబడలేక ఒకవైపు వడగాలి వేడి తట్టుకోలేక నాన్న అవస్థలు పడుతున్నారు. ధవళేశ్వరం మేజర్ పంచాయితీ కావడంతో అధిక సంఖ్యలో సామాజిక పెన్షన్‌దారులు ఉండడంతో స్టేట్ బ్యాంక్ ఆంధ్ర బ్యాంక్ లాంటి బ్యాంకుల వద్ద లబ్ధిదారులు ఉదయం నుంచి పడిగాపులు పడుతున్నారు. ప్రభుత్వం ఒకవైపు వారి ఎకౌంట్‌లో జమ చేస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని చెప్పినా నగదు

గోపాలపురంలో బ్యాంకుల వద్ద ఎదురుచూస్తున్న వృద్ధులు

గోపాలపురంలో బ్యాంకుల వద్ద ఎదురుచూస్తున్న వృద్ధులు

బ్యాంకులో తమ ఎకౌంట్లో పడిందో లేదో అని ఆందోళనలతో లబ్ధిదారులు అందోళన చెందారు.

గోపాలపురంలో పెన్షన్ కోసం బ్యాంకుల వద్దకు వృద్ధులు, వితంతువులు దూర ప్రాంతాల నుంచి ఉదయాన్నే చేరుకుని పడుగాపులు పడుతున్నారు. మండలంలోని పలు బ్యాంకుల వద్ద, మినీ బ్యాంకుల వద్ద వృద్ధులు పెన్షన్ కోసం ఎదురుచూపులు చూస్తూ వేసవి తాపాన్ని తట్టుకోలేక పడుతూ లేస్తూ ఎదురు చూస్తున్నామని తెలిపారు. పలు గ్రామాల నుండి బ్యాంకుల వద్దకు ఉదయాన్నే చేరుకున్నారు. వద్ధులు కావడంతో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ సుగర్ వ్యాధులు ఉన్న వారు బ్యాంకు ఉద్యోగులు వచ్చే సమయం కంటే ముందుగానే డబ్బులు కొరకు బ్యాంకుల వద్దకు చేరుకున్నారు. పలువురికి నగదు జమ కాలేదని తెలపడం తీవ్ర ఆందోళన గురయ్యారు. దీనికి తోడు బ్యాంకుల వద్ద ఉన్న ఎటిఎంలు పని చేయకపోవడంతో అవస్థలు పడ్డారు.

నన్నయలో జియోఇన్ఫర్మేటిక్స్ కోర్సు ప్రారంభం

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ రాజమహేంద్రవరం ప్రాంగణంలోని ఎంఎస్‌సి జియోఇన్ఫర్మేటిక్స్ కోర్సును ప్రారంభిస్తున్నామని, ఎపి పీజీ సెట్ ద్వారా విద్యార్థులు ఈ కోర్సులో ప్రవేశం పొందవచ్చునని విసి ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీలో దీనికి సంబంధించిన బ్రోచర్‌ను విసి గురువారం ఆవిష్కరించి వివరాలు వెల్లడించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ద్వారా ఎంఎస్‌సి జియోఇన్ఫర్మేటిక్స్ నూతన కోర్సును అందిస్తున్నామని, ఏదైనా రెండు సబ్జెక్టులతో సైన్స్ గ్రాడ్యుయేట్లు (కంప్యూటర్ సైన్సెస్, జియాలజీ, జియోగ్రఫీ, లైఫ్ సైన్సెస్, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, స్టాటిస్టిక్స్, ఫోరెన్సిక్ సైన్స్, ఫారెస్ట్రీ, అగ్రికల్చర్ సైన్సెస్, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీ, ఎలక్ట్రానిక్స్) చేసిన విద్యార్థులంతా ఈ కోర్సులో చేరేందుకు అర్హులన్నారు. ఎపి పీజీ సెట్ ద్వారా విద్యార్థులు ఈ కోర్సులో ప్రవేశం పొందవచ్చునని, మే 4వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫెలోషిప్‌లు లభిస్తాయన్నారు. జియోఇన్ఫర్మేటిక్స్ చేసిన విద్యార్థులకు పరిశోధనల్లోను, ఉద్యోగ, ఉపాధిలో అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఇస్రో, ఎన్‌ఆర్‌ఎస్‌సి, ఎన్‌బిఎస్‌ఎస్, ఎస్‌ఎస్‌డిఐ, ఎఫ్‌ఎస్‌ఐ, జిఎస్‌ఐ, డిఆర్‌డిఒ, ఎన్‌ఐఆర్‌డి. వంటి ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగావకాశాలు

కోర్సు బ్రోచర్‌ను ఆవిష్కరించిన విసి పద్మరాజు

ఉంటాయన్నారు. యాక్సెంచర్, భారతి ఎయిర్‌టెల్, కాగ్నిజెంట్ టెక్నాలజీ, సైయెంట్, జెనెసిస్ ఇంటర్నేషనల్, గూగుల్, ఇన్ఫోసిస్ బిపిఎం, టిసిఎస్, టెక్ మహీంద్రా, ట్రింబుల్ మ్యాప్‌లు, విప్రో వంటి పారిశ్రామిక సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఎపి పీజీ సెట్ ద్వారా ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఎంఎస్‌సి జియోఇన్ఫర్మేటిక్స్ కోర్సులో ప్రవేశం పొందవచ్చునని తెలిపారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్‌లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విభాగాధిపతి ఆచార్య వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఫ్లెక్సీ తొలగించాలని ఒత్తిడి

ప్రజాశక్తి-కడియం

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఫ్లెక్సీని తొలగించాలని తనపై కడియం పోలీస్‌లు ఒత్తిడి చేస్తున్నారని మండలంలోని పొట్టిలంక గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నక్కా వెంకటరత్నంరాజు ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టిలంక జాతీయ రహదారి పక్కన అంబేద్కర్ యువజన సంఘం పేరున అంబేద్కర్ ఫోటోతో పాటు సంఘ సభ్యుల ఫోటోలతో ఫ్లెక్సీని ఆరేళ్ల క్రితం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈ ఫ్లెక్సీని తొలగించాలని కడియం సిఐ తనపై ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. ఈ ఫ్లెక్సీ ఏ రాజకీయ పార్టీకీ చెందింది కాదని ఎన్నికల కోడ్ పరిధిలోకి ఈ ఫ్లెక్సీ రాదని ఎంత చెప్పినా సిఐ వినడం లేదన్నారు. ఫ్లెక్సీని వెంటనే తీయకపోతే తమపై కేసులు నమోదు చేస్తామని

కలెక్టర్‌కు పంపిన వినతిపత్రంతో రాజు

హెచ్చరించారన్నారు. దళితులైన తమపై కక్షపూరితమైన పదజాలంతో కడియం పోలీసులు ప్రవర్తించడం చాలా అన్యాయమన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు రిజిస్టర్ పోస్టు ద్వారా వినతిపత్రం పంపించామన్నారు. సంబంధిత ఎన్నికల అధికారులకు కూడా సమాచారం పంపించామని చెప్పారు. ఎన్నికల నేపథ్యంలో సంబందిత ఉన్నతధికారులు నిబంధనల ప్రకారం ఫ్లెక్సీని తొలగించాలని ఆదేశిస్తే అమలు చేయడానికి తమకు అభ్యంతరంలేదన్నారు. కానీ కడియం సిఐ దళితుల పట్ల వ్యవహరిస్తున్న తీరు బాధాకరమన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి, సిఐపై చర్యలు తీసుకుని, తమకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.

50 మంది టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-తాళ్లపూడి

అన్నదేవరపేటకు చెందిన 50 మంది గురువారం వైసిపి నుంచి టిడిపిలో చేరారు. టిడిపి సీనియర్ నాయకుడు పెండ్యాల అచ్చిబాబు పలు గ్రామాల్లో వివిధ వర్గాలతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్న తరుణంలో అన్నదేవరపేటలో జరిగిన సమావేశం అనంతరం అంబేద్కర్ నగర్కు చెందిన 50 మందికి టిడిపి జెండాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు అల్లూరి విక్రమాదిత్య, కొటారు జగపతి తదితరులు పాల్గొన్నారు.

పెద్దేవంలో వైసిపి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి-తాళ్లపూడి

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు తోట రామకృష్ణ కోరారు. వైసిపి కొవ్వూరు నియోజకవర్గ అభ్యర్థి తలారి వెంకట్రావు రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ గూడూరు శ్రీనివాస్ విజయాన్ని కోరుతూ మండలంలోని పెద్దేవం గ్రామంలో గురువారం ముందుగా దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణతో పాటు గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు చింతా వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదేవరపేటలో బాబూ ష్యూరిటీ..

ప్రజాశక్తి-తాళ్లపూడి

రాష్ట్రానికి గ్యారెంటీ భవిష్యత్తు కావాలంటే అది చంద్రబాబు ష్యూరిటీతోనే సాధ్యమని ఉమ్మడి కూటమి బలపరిచిన టిడిపి కొవ్వూరు అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఉమ్మడి పార్టీల ఆధ్వర్యంలో తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో గురువారం టిడిపి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యువ నాయకుడు అల్లూరి విక్రమాదిత్య ఇంటి వద్ద నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో ముప్పిడి ప్రచార రథంపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ముప్పిడి వెంట అల్లూరి విక్రమాదిత్య, కొటారు వెంకట్రావు, కాకర్ల సత్యేంద్ర, గణపతి, భరత్, గంగరాజు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న అరిగెల అరుణకుమారి

రెండు గ్రామాల్లో కాంగ్రెస్ ప్రచారం

ప్రజాశక్తి-తాళ్లపూడి

కాంగ్రెస్ పార్టీ కొవ్వూరు నియోజకవర్గం అభ్యర్థి అరిగెల అరుణకుమారి గురువారం మండలంలోని తాళ్లపూడి, గజ్జరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆంధ్ర ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలను ప్రజలకు వివరిస్తూ వాటి వల్ల కలిగే లాభాలను తెలిపారు. ఈ ప్రచారంలో సాయన సుబ్బారావు, పిసిసి కార్యవర్గ సభ్యులు గెద్దం సాయిబాబా, కొణిదెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ

ప్రజాశక్తి-మండపేట

మండే ఎండల తీవ్రతతో వేసవి ఉష్ణోగ్రతలు పెరిగి పోయాయి. నిలువ నీడ లేని రోడ్డు పక్కల చిరు వ్యాపారుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. దీన్ని చూసి వీరికి నీడ కల్పించాలని వాసవి క్లబ్ వనిత సంకల్పించింది. మండపేటలో ఎండలో నిలబడి జామకాయలు విక్రయిస్తున్న ఇద్దరు వీధి వ్యాపారులకు వాసవిక్లబ్ వనిత ఆధ్వర్యంలో గురువారం గొడుగులు ఉచితంగా అందజేశారు. వనిత క్లబ్ అధ్యక్షురాలు కాళ్లకూరి శాంతి, ఐపిసి బోడా వీర్రాజు ఎండలో ఉన్న తమకు రక్షణగా గొడుగులు అందించిన వాసవిక్లబ్ వనితకు చిరు వ్యాపారులు కతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి వ్యాపారులు పట్టణంలో చాలా మంది ఉన్నారని, మరింత మంది దాతలు ముందుకు వచ్చి వారికి కూడా గొడుగులు ఇవ్వాలనిపట్టణ ప్రజలు కోరుతున్నారు.

6న వేమగిరిలో ప్రధాని మోడీ సభ

ప్రజాశక్తి-కడియం

ఎన్డిఎ కూటమి ఆధ్వర్యంలో ఈ నెల 6న మండలంలోని వేమగిరి జాతీయ రహదారి పక్కన విజయ శంఖారావం బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఈ సభలో ప్రధాని నరేంద్ర మోడీ, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. గతంలో టిడిపి మహానాడు బహిరంగ సభ జరిగిన ప్రదేశంలోనే ఈ సభ జరగనుంది. ఎలాంటి తుపాను, గాలి వానలు వచ్చినప్పటికీ చెక్కుచెదరని అధునాతన వేదికను సిద్ధం చేస్తున్నారు. ముగ్గురు నేతలు వచ్చేందుకు అనువైన హెలిప్యాడ్ ప్రదేశాలను గురువారం ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్, జిల్లా పి.జగదీష్, ఎఎస్పిలు అనిల్ కుమార్, రాజకుమార్ రాజు, జాయింట్ కలెక్టర్ తేజ్భరత్ పరిశీలించారు.

298 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి - ఉండ్రాజవరం, చాగల్లు

మండలంలో వాలంటీర్ల రాజీనామాలు అధికారుల ఆమోదం పొందాయి. మండలంలో మొత్తం 362 మంది వాలంటీర్లు విధులు నిర్వహిస్తుండగా, వారిలో గురువారం 298 మంది తమ రాజీనామాలు ఆయా పంచాయతీల కార్యదర్శులకు అందజేశారు. వాలంటీర్ల అన్ని రాజీనామాలను ఆమోదించినట్లు ఎంపిడిఒ కె.నరేంద్ర రెడ్డి తెలిపారు.

నలుగురు వాలంటీర్ల రాజీనామా

చాగల్లు మండలంలో నలుగురు వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ ఎన్.బుజ్జి తెలిపారు. నెలటూరు సచివాలయం నుండి ముగ్గురు, దారవరం సచివాలయం నుంచి ఒకరు వ్యక్తిగత కారణాల రీత్యా రాజీనామా చేసినట్లు ఆమె తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గోపాలపురం

నేడు ఎల్ఎన్డి పేట సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న రాజంపాలెం, దొండపూడి గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలుపు చేస్తామని విద్యుత్ శాఖ ఇఇ బి.వీరభద్రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం వార్షిక మరమ్మతుల నిమిత్తం ఎల్ఎన్డి.పేట సబ్ స్టేషన్ పరిధిలోని రాజంపాలెం, దొండపూడిలో వ్యవసాయ, గృహ, వాణిజ్యానికి ఉదయం 6 గంటల నుంచి, మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు.

ప్రకటన

నా క్లయింటు శ్రీకాకుళం జిల్లా, కోమర్తి, రావుల వలస గ్రామం, డో.నెం.1-189రు కాపురస్తులు మెరుగు రామకృష్ణ గారి కుమారుడు **మెరుగు ప్రసాదరావు** గారు నాకు యిచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, గొల్లప్రోలు మండలం, ఎ.విజయనగరం గ్రామం ఓ.సి.పేట, డో.నెం.1-4రు కాపురస్తులు ముదునూరి సత్యవెంకట సీతారామ కృష్ణంరాజు గారి భార్య **ముదునూరి కవిత** గారు ది.16-12-2023వ తేదీన దాట్ల (లేటు) కాలీకృష్ణ ప్రతాప్ వర్మ గారి భార్య వత్సవాయి రామభారతి గారి వద్ద నుండి క్రయ దస్తావేజు నెం.**11590/2023** (SRO ప్రత్తిపాడు) ద్వారా కొనుగోలు చేసిన ఆస్థిని అమ్మజూపగా నా క్లయింటు కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకునియున్నారు.

కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్థిపై ఎటువంటి క్లయిములు, తగాదాలు ఏమైనా ఉన్న యెడల ఈ ప్రకటన ప్రచురించిన వారం రోజులలోగా ఈ దిగువ అడ్రసుకు లిఖిత పూర్వకముగా తెలియజేయవలెను. తదుపరి వచ్చు క్లయిములు మా క్లయింటును బైండు చేయజాలవు.

ఎ-షెడ్యూలు: పూర్వం తూర్పుగోదావరి జిల్లా, ప్రస్తుతం కాకినాడ జిల్లా, సర్పవరం సబుడి, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, వార్డు నెం.30, బ్లాక్ నెం.70, కాకినాడ రమణయ్యపేట, సర్వే నెం.91/3 & 140/1-7రు తాలూకు య.8.03ట్లు, ఎల్.పి.నెం.43/1990రు దాఖలా ప్లాట్ నెం.6(పి) తాలూకు చ॥గ॥ 499.875రు లేక 417.96 చ॥మీ॥ స్థలమునకు హద్దులు, కొల్తల వివరం:

ఐటన్ నెం.1: తూర్పు: అ.71.50 లు - యిందలి 2వ ప్రతి, **పడమర:** అ.71.50లు - జయంతి లక్ష్మీనరసింహ శాస్త్రి గారి స్థలం, **దక్షిణం:** అ.56.25లు - 30 అ॥లు వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** అ.56.25 - వి.సత్యవేణి గారి స్థలం. సదరు హద్దుల మధ్యస్తమైన 446.875 చ॥గ॥లు లేక 373.64 చ॥మీ॥లు స్థలం.

ఐటన్ నెం.2: తూర్పు: అ.71.50 లు - ప్లాట్ నెం.5రు స్థలం, **పడమర:** అ.71.50లు - యిందలి 1వ ప్రతి, **దక్షిణం:** అ.10లు - 30 అ॥లు వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** అ.10.06 - వి.సత్యవేణి గారి స్థలం. సదరు హద్దుల మధ్యస్తమైన 79.44 చ॥గ॥లు జాయింట్ అనిర్ధష్టం 53 చ॥గ॥లు స్థలం.

బి-షెడ్యూలు: సదరు 'ఎ' షెడ్యూల్‌లో ఉదహరించిన మొత్తం స్థలములో **"శ్రీ రెసిడెన్సీ"** అను పేరుతో నిర్మించిన మల్టీ స్టోరీడ్ బిల్డింగ్ నందలి ఫస్ట్ ఫ్లోర్‌లోని డో.నెం.70-2-146/ఎ2రు, అసెస్మెంట్ నెం.1060046487రు గల 650 చ॥అ॥ విస్తీర్ణంలో గల నెం.ఎ-2రు గల రెసిడెన్షియల్ యూనిట్‌కు (కామన్ ఏరియాతో కలిపి) హద్దుల వివరం:

తూర్పు: కామన్ కారిడార్, **పడమర:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** వై.ఎస్.రామకృష్ణ గారి ప్లాట్ నెం.ఎ1, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై. పై 'ఎ' షెడ్యూలు దాఖలా అనిర్ధష్టపు స్థలం, 'బి' షెడ్యూలు దాఖలా ప్లాటు అందుల సర్వం సహా.

కారిపల్లి శ్రీరామచంద్రమూర్తి
బుడితి సురేష్ కుమార్
అడ్వకేట్స్, కాకినాడ
సెల్: 8019991957, 7013111656

కాకినాడ
తేది: 02-05-2024

రాష్ట్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలో పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గోపాలపురం అభ్యర్థి సోడదాసి మార్టిన్ లూథర్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కరిచర్లగూడెం, సంజీవపురం, రేగులగుంట, నందిగూడెం గ్రామాల్లో మ్యానిఫెస్టో పత్రాలను గ్రామస్తులకు ఇంటింటా పంపిణీ చేశారు. పార్టీ నాయకులు జ్యేష్ట సతీష్ బాబు, మట్టపర్తి రామ్మోహనరావు, గన్నిన రామారాయుడు, కొలురి బాబాజీరావు, గుత్తికొండ సూరిబాబు, ఫ్రాన్సిస్, గోతం వెంకటేశ్వరరావు, ఏడుకొండలు పాల్గొన్నారు.

గోకవరంలో శివ గణేష్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-గోకవరం

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మరోతి శివగణేష్

మండలంలోని గోకవరం, తంటికొండ, గాదెలపాలెం, ఇటికాయలపల్లి, గోపాలపురం, అచ్యుతాపురం, గుమ్మళ్లదొడ్డి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి మరోతి శివ గణేష్ గురువారం ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివ గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తొమ్మిది హామీల గురించి వివరించారు. రూ.రెండు లక్షల రైతు రుణమాఫీ, ప్రతి కుటుంబంలో మహిళకు నెలకు రూ.8,333, నిరుద్యోగులకు రూ.30 లక్షలు, రెండున్నర లక్షల ఉద్యోగాల కల్పన, ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం రూ.400, రూ.ఐదు లక్షలతో పేదలకు గృహ నిర్మాణం, వృద్ధులకు రూ.4 వేల పెన్షన్, వికలాంగులకు రూ.6 వేలు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా, రైతులకు గిట్టుబాటు ధర, కెజి టు పిజి ఉచిత విద్య తదితర పథకాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఆదరించాలని, కాంగ్రెస్ పార్టీతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సంక్షేమం సాధ్యమని తెలిపారు. మే 13వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాకినాడ ఎంపీగా పోటీ చేస్తున్న కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ అభ్యర్థి ఎంఎం.పల్లం రాజు, తనకు హస్తం గుర్తుపై ఓటు ముద్రను వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీవత్సవాయి సత్యనారాయణరాజు, డాక్టర్ నక్కా సత్యనారాయణ, గుర్రాల రత్నాజీరావు, బదిరెడ్డి ప్రసాద్, బొల్లం బాపిరాజు, కొండా శ్రీను, మాసారపు అప్పారావు, ఎగుపాటు మహేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

This may be published in Newspapers and TV from the day following the last date for withdrawal of candidature and upto two days before the date of poll

Format C-1

(for candidate to publish in Newspapers,TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate: **PONNADA VENKATA SATISH KUMAR**
T.T.R.Nagar, Mummidivaram Mandal,
Dr. B.R.Ambedkar Konaseema District

Name of political party: **Yuvajana Sramika Rythu Congress Party (YSRCP)**

Name of Election: **General Elections To Legislative Assembly Andhra Pradesh State-2024**

*Name of Constituency: **43- MUMMIDIVARAM**

I **PONNADA VENKATA SATISH KUMAR** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

SI. No.	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1.	Honbl'e Judicial First Class Magistrate : Mummidivaram	FIR No: 158/2024, dated : 19-04-2024	Pending (FIR Stage, Charge Sheet Was Not Filed)	U. Sec 188 R/w 34 of I.P.C, Disobedience to order duly promulgated by a public servant

(B) Details about cases of conviction for criminal offences

SI. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
1.	NOT APPLICABLE	NOT APPLICABLE	NOT APPLICABLE

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

PONNADA VENKATA SATISH KUMAR,
43-Mummidivaram Assembly Constituency
T.T.R.Nagar, Mummidivaram Mandal,
Dr. B.R.Ambedkar Konaseema District

టిడిపిలో చేరిన వారితో ఎంఎల్‌ఎ చినరాజప్ప

టిడిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట పట్టణంలో 13, 26వార్డులకు చెందిన వైసిపి నాయకులు గురువారం టిడిపిలో చేరారు. 26వ వార్డు కౌన్సిలర్ కీర్తిశేషులు నక్క లలిత భర్తతో పాటూ నక్కా బాబూరావు, నక్కా జానకి రామయ్య, నక్కా శ్రీనివాసులు వారి అనుచరులు సుమారు వందమంది టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. 13వ వార్డుకు చెందిన పెయ్యాల చక్రవర్తితో పాటు సుమారు 30 మంది స్థానిక నాయకులు కాళ్ల రవీంద్ర ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. టిడిపి పట్టణ కార్యదర్శి బడుగు శ్రీకాంత్ వర్క్ షాప్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో వారు పార్టీ కండువాలు కప్పుకున్నారు. పెద్దాపురం టిడిపి అభ్యర్థి, ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి విజయానికి కృషి చేయాలని రాజప్ప వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడబాల కుమారస్వామి, కంటే జగదీశ్, యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, వల్లూరి దొర, నిమ్మకాయల కిరణ్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన కండువాలు కప్పుతున్న నానాజీ

రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని తరిమి కొట్టండి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఈ రాష్ట్రానికి పట్టిన వైసిపి దరిద్రాన్ని తరిమికొట్టాలని టిడిపి రూరల్ కో-ఆర్డినేటర్, మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక వలస పాకలలో శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన బిసి నాయకుడు పెంకె వీరబాబు, వైసిపికి చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన నమ్మి లక్ష్మణ్ 600 మంది అనుచరులతో జనసేన అభ్యర్థి పంతం నానాజీ సమక్షంలో టిడిపి రూరల్ కో-ఆర్డినేటర్ పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు ఆధ్వర్యంలో జనసేన, టిడిపి పార్టీల్లో చేరారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడారు. ఇక పది రోజులు మాత్రమే సమయం ఉంది కాబట్టి కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి గెలిపించాలన్నారు. అనంతరం వలసపాకల సాయి బాబా గుడి నుంచి మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సలాది శ్రీనివాస్‌బాబు, గౌతమ్, టిడిపి నాయకులు తాతపూడి రామకృష్ణ, ఎం.లక్ష్మణ్, జివి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

3, 4 తేదీల్లో ఇవిఎంల కమిషనింగ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

జిల్లాలో ఏడు నియోజక వర్గాల పరిధిలో అభ్యర్థుల సమక్షంలో బెల్ ఇంజినీర్ల ఆధ్వర్యంలో ఇవిఎం కమిషనింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ మాధవీలత తెలిపారు. గురువారం ఎస్‌కెవిటి డిగ్రీ కళాశాలలో రాజమండ్రి సిటీ నియోజక వర్గ ఇవిఎంలలో బ్యాలెట్ పత్రాలు జోడించే ప్రక్రియపై ఆర్ఓ కె.దినేష్‌కుమార్‌తో కలిసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో శుక్ర , శనివారం ఇవిఎంల కమిషనింగ్ కోసం చేస్తున్న ఏర్పాట్లును పరిశీలించామన్నారు. ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో ఉన్న 1577 పోలింగ్ కేంద్రాల కోసం 1,895 బ్యాలెట్ యూనిట్స్, 1,895 కంట్రోల్ యూనిట్స్, 2050 వివి పాట్స్ సిద్ధం చేశామన్నారు. వీటిని ఆయా నియోజక వర్గాల స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించామన్నారు. అభ్యర్థులు, వారి ప్రతినిధుల సమక్షంలో ఇవిఎంల కమిషనింగ్‌ను బెల్ ఇంజినీర్లు నిర్వహిస్తారన్నారు. ప్రతి నియోజక వర్గానికి ముగ్గురు చొప్పున బెల్ ఇంజినీర్లను కమిషనింగ్ కోసం కేటాయించామని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియని వీడియో రికార్డింగ్ చేస్తామన్నారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ ఫలితాల్లో ఖైదీల ప్రతిభ

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ఇటీవల విద్యాశాఖ విడుదల చేసిన ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షా ఫలితాల్లో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు ఖైదీలు అత్యుత్తమ ఫలితాలు సాధించారని జైలు సూపరింటెండెంట్ ఎస్.రాహుల్ తెలిపారు. గురువారం ఆయన సెంటర్ జైల్లో పొస్పైన విద్యార్థులను అభినందించారు. అలాగే టెన్త్, ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరి ఖైదీలు సురేష్ కుమార్, మాణిక్యంలను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిసారిగా రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి 48 మంది ఖైదీలు ఓపెన్ టెన్త్ పరీక్షలు రాశారన్నారు. వారిలో 39 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. 81 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అలాగే ఓపెన్ ఇంటర్మీడియట్‌లో 12 మంది పరీక్ష రాయగా 11 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. రెండు విభాగాల ఫలితాల్లో 90 శాతం ఫస్ట్ క్లాసులు వచ్చాయన్నారు. అలాగే గతేడాది డిగ్రీ పరీక్షల్లో సెంట్రల్ జైలు ఖైదీకి రెండు బంగారు పతకాలు వచ్చాయన్నారు. ఖైదీలు జైల్లో సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ పవర్తన మార్చుకుంటూ విడుదలైన తర్వాత సమాజంలో ఉత్తమ పౌరులుగా రాణించాలని, జైల్లో నేర్చుకున్న వృత్తులతో మంచి

పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ఖైదీలు, అభినందిస్తున్న జైలు సూపరింటెండెంట్ రాహుల్

జీవనోపాధిని పొందాలని ఆకాంక్షించారు. ఖైదీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న డిప్యూటీ సూపరింటెండెంట్ రాజకుమార్‌ని, చదువుకు ప్రోత్సహిస్తున్న జైలర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు చిలుకూరి శ్రీనివాసరావు, ఎం.ఎ.శర్మ, వార్డర్ శంకర్రావులను అభినందించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ రాజకుమార్ మాట్లాడుతూ టైలరింగ్, వెల్డింగు, ప్లంబింగ్, చేనేత, గార్డెనింగ్ వంటి అనేక వృత్తుల్లో ఖైదీలకు శిక్షణ ఇస్తున్నామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని ఖైదీలు మంచి జీవితాన్ని గడపాలని కోరారు. ఖైదీలు వేసవి తాపానికి గురికాకుండా బేరక్ రూమ్‌లకు కూల్ పెయింటింగ్, కిటికీలకు చల్లని తెరచాపలు, చల్లని కుండనీళ్లు, పంకాల సదుపాయం ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అనంతరం జైలు విద్యార్థులందరికీ స్వీట్లు పంచారు.

'కూటమి మేనిఫెస్టోతో కన్నబాబులో వణుకు'

ప్రజాశక్తి - కరప, కాకినాడ రూరల్

కూటమి మేనిఫెస్టోతో ఎంఎల్‌ఎ కురసాల కన్నబాబుకి వణుకు మొదలైందని జనసేన కాకినాడ రూరల్ నియోజకవర్గ అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) అన్నారు. గురువారం కాకినాడ రూరల్ లోని 1, 2, 47, 48, 49, 50 డివిజన్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో గ్రామాలు అధ్వానంగా తయారయ్యా యన్నారు. రోడ్డు, తాగునీరు సమస్య, కమ్యూనిటీ భవనాలు ఇలా అనేక సమస్యలు కనిపిస్తున్నాయని, ఈ ఐదేళ్లలో ఒక్క పని కూడా చేయలేదన్నారు. ఈ గ్రామాల్లో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది టిడిపి హయంలోనేని అన్నారు. ఎంఎల్‌ఎ, తన అనుచరులు అరాచకాల గురించి చెప్పాలంటే రోజులు సరిపోవు అన్నారు. ఇప్పటికే ఓటమి తప్పదని భావిస్తున్న తరుణంలో టిడిపి కూటమి మేనిఫెస్టో రావడంతో కన్నబాబుకు ఉన్న కొద్దిపాటి ఆశలు గల్లంతయ్యాయన్నారు. వైసిపి మేనిఫెస్టోపై ఆ పార్టీ శ్రేణులు కూడా సంతోషంగా లేవన్నారు ఇప్పటికే కూటమి మేనిఫెస్టో జనాల్లోనికి వెళ్లిందని, దీనిపై అంతటా హర్షం

మాట్లాడుతున్న జనసేన అభ్యర్థి పంతం నానాజీ

వ్యక్తం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పెనుగుదురు లో ఆత్మీయ సభ

కరప మండలం పెనుగుదురు గ్రామంలో కూటమి ఆధ్వర్యంలో రెడ్డిపల్లి భాస్కర్ సమక్షంలో ఆత్మీయ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూటమి బలపర్చిన ఎంపీ, అసెంబ్లీ జనసేన పార్టీ అభ్యర్థులు తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్, పంతం నానాజీ, మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి దంపతులు హాజర య్యారు. సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు, పెంకే శ్రీనివాస్ బాబా,నులుకుర్తి వెంకటేశ్వరరావు, బొండా సూర్యారావు, భోగి రెడ్డి కొండబాబు, భోగిరెడ్డి గంగాధర్ తదితరులు మాట్లాడారు. కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తొలిత పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం నానాజీ మాట్లాడుతూ కాకినాడ రూరల్‌లోని వైసిపి నుంచి జనసేనలోకి వలసలు కొనసాగుతున్నాయన్నారు. వలసపాకల గ్రామానికి చెందిన 200 వైసిపి కార్యకర్తలు జనసేన పార్టీలోకి చేరారని తెలిపారు. అలాగే కరప మండలానికి చెందిన 100మంది వైసిపి నాయకులు, కార్యకర్తలు స్వామి నాయుడు , కరప మాజీ సర్పంచ్, పెంకే గోపి, వేములవాడ గ్రామానికి చెందిన మీసాల రాంబాబు ఆధ్వర్యంలో, గొర్రిపూడి గ్రామానికి చెందిన మాజీ సొసైటీ డైరెక్టర్ కలవల రాజు, శివకోటి శీను బాబు, తన అనుచరులు జనసేన పార్టీలోకి చేరారు.

ఆదిరెడ్డి తరఫున ఎంఎల్‌ఎ భవాని ప్రచారం

ప్రజాశకిత - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ తరఫున ఆయన సతీమణి, ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి భవాని ముమ్మర ప్రచారం చేస్తున్నారు. స్థానిక 43వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ కంటిపూడి పద్మావతి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కంటిపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ

కరపత్రం ఇస్తున్న ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి భవాని

సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తన భర్త ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. కూటమి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమ పాలన కూటమి అధికారంతోనే సాధ్యమన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందాలంటే కూటమితోనే సాధ్యమన్నారు. రాజమహేంద్రవరాన్ని టూరిజం హబ్ తీర్చిదిద్దుతామన్నారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక రక్షణ ఏర్పాట్లు చేస్తామన్నారు. క్రీడాకారుల కోసం మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. నిరుద్యోగ యువత కోసం ఉపాధి అవకాశాలు వచ్చేలా చేస్తామన్నారు. సంక్షేమ పథకాలు అందరికి సక్రమంగా అందలన్నా... రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ ప్రచారంలో మాజీ కార్పొరేటర్ జవ్వాది మురళి, నాయకులు వాసంశెట్టి వెంకట సతీష్, కె.శ్రీను, చల్లా వెంకటేష్, సుధా సోమశేఖర్, ఎన్.బాబు, కొవ్వాడ బాబు, జనసేన పార్టీ నాయకులు చైతన్య, ధర్మరాజు, ప్రసాద్, భువన తదితరులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో ప్రాధాన్యత పట్ల హర్షం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

కూటమి మేనిఫెస్టోలో నాయీ బ్రాహ్మణులకు ప్రాధాన్యత కల్పించడం పట్ల ఆ సామాజిక వర్గానికి చెందిన టిడిపి రాజమండ్రి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి దాస్యం ప్రసాద్, టిడిపి నాయీ బ్రాహ్మణ సాధికారిక సమితి నగర అధ్యక్షులు అలజంగి దేవుడు, తెలుగు యువత నగర కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి కందికొండ అనంత్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో దాస్యం ప్రసాద్ మాట్లాడారు. నాయీ బ్రాహ్మణ సామాజికవర్గం కూటమికి మద్దతు తెలుపుతుందన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో కూటమికి అధికారం తీసుకొచ్చేందుకు తామంతా కృషి చేస్తామన్నారు. వైసిపి పాలనలో నాయీ బ్రాహ్మణులకు అన్యాయం జరిగిందన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో చేసిన వాగ్దానాలను విస్మరించారన్నారు. నాయీ బ్రాహ్మణులకు ఎంఎల్‌సి పదవి ఇవ్వకుండా మోసం చేశారన్నారు. ఇటీవల జగన్ విడుదల చేసిన వైసిపి మేనిఫెస్టోలో నాయీ బ్రాహ్మణులకు ఎలాంటి వరాలు ప్రకటించలేదన్నారు. టిడిపి మేనిఫెస్టోలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉండే దేవాలయాల్లో పని చేసే నాయీ బ్రాహ్మణులకు రూ.25 వేల వేతనం ప్రకటించడం సంతోషకరమన్నారు. 200 యూనిట్ల వరకూ విద్యుత్ బిల్లు ఉచితం ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. నాయీ బ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇచ్చిన కూటమి అధినేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కందికొండ అనంత్ మాట్లాడుతూ ఆదరణ పథకం ద్వారా చంద్రబాబు తమను ఆదుకోవడంతో పాటు తమ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా తమ ప్రతిభను మెరుగుపరిచారన్నారు. కూటమికే తాము పట్టం కడతామన్నారు. అలజంగి దేవుడు మాట్లాడుతూ నగరంలో 450 షాపులు ఉన్నాయని, వారందరినీ కలిసి ఆదిరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు.